క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం

మిర్యాలగూడ : నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 24న జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి పెనుగొండ ఏసన్న షాట్‌పుట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏసన్న పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు నీలం రమేష్, శివశంకర్, హెచ్ఎం సుజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణుడు వల్లవరపు సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడి వైద్యుల ఖర్చుల నిమిత్తం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ సహకారంతో బుధవారం రూ.16,500 అందజేశారు. కార్యక్రమంలో కేతేపల్లి యాదగిరి, గోలి యాదగిరి, రాచమల్ల పెద్ద వీరయ్య, రాయించు స్వామి, అలుగుబెల్లి వెంకట్, మహేశ్వరపు రవి, ఇటిక్యాల సత్యనారాయణ, ఎస్.వెంకన్న, మానియస్, యాదగిరి, రామకృష్ణ, అశోక్, సైదులు, వెంకన్న తదితరులున్నారు.

రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న వెంకన్న

దేవరకొండ: కొండమల్లేపల్లి మండలం చెన్నారం వద్ద గల ప్రభుత్వ గిరిజన గురుకుల వసతి గృహం వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వసతిగృహం పేరెంట్స్ కమిటీ చైర్మన్ బుర్రి వెంకన్న కోరారు. ఈ మేరకు బుధవారం దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రమేశ్‌బాబు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారం వద్ద గల పాఠశాల, వసతి గృహం వద్ద బస్టాప్ ఏర్పాటు చేస్తే వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. అనంతరం డిపో మేనేజర్‌ను శాలువాతో సన్మానించారు. వినతిపత్ర ం అందజేసిన వారిలో జిల్లా రాములు, వెంకన్న, ప్రసాద్ తదితరులున్నారు.


ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు



ప్రజా పాలన వియోత్సవాల్లో కళాకారుల ప్రదర్శన

కొండమల్లేపల్లి(చింతపల్లి) : చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు, గొడుకొండ్ల, చింతపల్లి గ్రామాల్లో బుధవారం కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలపై తెలంగాణ కళాసాంస్కృతిక సారథి బృందం ఆట పాటలతో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించింది. కార్యక్రమంలో బృందం సభ్యులు, పుష్పలత, సంధ్యారాణి, లతీఫ్, జానకమ్మ, వసంత, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా విజయ్‌కుమార్



నియామకపత్రం అందుకుంటున్న విజయ్‌కుమార్

పెద్దవూర : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోడె విజయ్‌కుమార్ నియమితులైనట్లు ఆ సంఘం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్‌లో బీసీ భవన్‌లో మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది శంకర్‌ల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు పేర్కొంది.

పక్కాగా..పారదర్శకంగా

- చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్‌లు
- ట్రాక్టర్‌లు, ఆటోలు, ట్యాంకర్లకు సైతం
- ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా అధికారుల ఏర్పాట్లు

దేవరకొండ: మున్సిపాలిటీల పరిధిలో చెత్త సేకరణపై నిత్యం పలు ఫిర్యాదులు వస్తుంటాయి. వాటిని అరికట్టేందుకు చెత్త సేకరణ పక్కాగా...పారదర్శకంగా జరిగేలా మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. దీనిలో భాగంగా చెత్త సేకరణ వాహనాలైన ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు, ట్యాంకర్లకు గోబల్ పొజిషనింగ్ సిస్టం (జీపీఎస్) ఏర్పాటు చేశారు. దీనికి టెండర్లు పూర్తి చేసి జీపీఎస్ పరికరాలు కూడా బిగించారు. దీంతో మున్సిపాలిటీలో వాహనాలు ఎక్కడ తిరిగి చెత్తను సేకరిస్తున్నాయో అధికారులకు స్పష్టంగా తెలుస్తుంది.

మున్సిపాలిటీలో ఇలా..:

దేవరకొండ మున్సిపాలిటీలో మొత్తం 8,489 గృహాలు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ప్రతి నిత్యం ఆయా కాలనీలు, దుకాణాల నుంచి 16టన్నుల చెత్తను మున్సిపల్ సిబ్బంది వాహనాల ద్వారా సేకరిస్తున్నారు. కాగా మున్సిపాలిటీలోని ఆయా వార్డులకు ప్రతి రోజూ తడిచెత్త, పొడిచెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలకు ఇప్పటికే జీపీఎస్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. మున్సిపాలిటీలో ఆటోలు 7ఉండగా 4ట్రాక్టర్లు ఉన్నాయి. ఒక వైకుంఠధామం వాహనానికి ఈ జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేశారు. అధికారుల పర్యవేక్షణలో టెక్నికల్ సిబ్బంది ఆయా వాహనాలకు పరికరాలు బిగించారు. మున్సిపల్ ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్, శానిటరీ అధికారులతో పాటు ఇతర అధికారులు కూడా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నాయో ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో సెల్‌ఫోన్‌లో స్పష్టంగా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. పారిశుద్ధ్య సిబ్బంది తమకు కేటాయించిన రూట్లో వెళ్తున్నారా?ఎక్కడైనా వాహనాలు నిలిపి ఉంచారా? ఎన్ని ట్రిప్పులు వాహనాలు తిప్పారు?తదితర విషయాలు జీపీఎస్ ద్వారా తెలిసిపోతాయి.



చెత్త సేకరణను పరిశీలిస్తున్న అధికారులు

పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలి



చెత్త సేకరణకు పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా అందించాలి. మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలపై క్షేత్రస్థాయి పరిశీలనకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేయించాం. దీంతో వాహనాల తనిఖీ చేసే సమయం అదా అవుతుంది. జీపీఎస్ ఏర్పాటు చేయడం వల్ల పనిలో పారదర్శకత పెరుగుతుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు తగ్గుతాయి. చెత్త సేకరణ కూడా పక్కాగా జరుగుతుంది.

– సుదర్శన్, మున్సిపల్ కమిషనర్, దేవరకొండ

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోని శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసం సందర్భంగా మిర్యాలగూడ కార్పెంటర్ యూనియన్ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అశోక్‌చారి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గడగోజు చంద్రశేఖర్, వెంకటాచారి, ఇనుగుర్తి గోవర్ధనాచారి, సొల్లేటి నర్సింహాచారి, వెంకటాచారి, సల్లోజు శ్రీనివాస్‌చారి, గుంటోజు వాసు, దేవులపల్లి యాదగిరిచారి, చొల్లేటి నాగాచారి ఉన్నారు.



అయ్యప్పలకు అన్నదానం నిర్వహిస్తున్న అశోక్‌చారి దంపతులు

అయ్యప్పస్వామికి అభిషేక మహోత్సవం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం స్వామికి అభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పసునూరి యుగేంధర్‌రెడ్డి, లక్ష్మయ్య, అంజయ్య, కృష్ణ, ఊరే జనార్దన్, గోపి పాల్గొన్నారు.

'బీసీలు చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : జాతీయ స్థాయిలో బీసీ కుల గణనను చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 5,6వ తేదీల్లో జరిగే బీసీలు చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టరును బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకే 50శాతం పైగా బీసీల జనాభా ఉందని, ప్రాతినిధ్యం వహిస్తుంది కనీసం 15శాతం కూడా దాటడం లేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు అన్నీ అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారుతున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2025 జనవరిలో చేపట్టబోయే జాతీయ జనగణనలో బీసీల కుల గణనను కూడా చేయాలన్నారు. అదే విధంగా బీసీల జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగం తదితర రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, సందేనబోయిన జయమ్మ, తిరందాసు విష్ణు, చెగొండి మురళి, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, ఎం.సావిత్రి, జయరాజు, శరత్, శ్రీధర్, తిరపతయ్య, సురేష్, రమేష్ తదితరులున్నారు.



మిర్యాలగూడలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

వీరమళ్ల పరమేష్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు వీరమళ్ల పరమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం అతడిని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు వల్లపు రెడ్డి, సుధాకర్‌గౌడ్, లక్ష్మారెడ్డి, దామోదర్, రవి, వెంకన్న తదితరులున్నారు.



పరమేష్‌ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

వేములపల్లి: మిర్యాలగూడలో వచ్చే నెల 2,3,4 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రెమడాల పరుశురాములు కోరారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో కోడిరెక్క వెంకన్న, పెంటమల్ల మంగమ్మ, లక్ష్మి, సౌమిత్, పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవూర : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, సీనియర్ నాయకుడు బషీర్ మాట్లాడుతూ జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పేద ప్రజలకు అండాదండ కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆదెపు నాగార్జున, డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ, చెన్నయ్య, డాక్టర్ రవి, మహేష్ పాల్గొన్నారు.



శెట్టిపాలెంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 వ తేదీలలో జరుగనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఎం జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెరికెజయ్‌కుమార్, కావలి కృష్ణయ్య, దేవయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాలల 'సింహగర్జన' పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న చేపట్టే హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నర్సయ్య కోరారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సింహగర్జన సభకు మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి విజయ్, బైరం గురవయ్య, పల్లా సుదర్శన్, శ్యామ్‌సుందర్, బైరం సైదులు, రోశయ్య, సతీష్, కర్ణసాగర్, వంశీ, పల్లా వినయ్, అంజి, నవీన్, రాములు, శ్రీను పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

తిప్పర్తి : పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాతలు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి ,ఎంఈఓ నర్సింహనాయక్, ప్రతీక్ ఫౌండేషన్‌చైర్మన్ గోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి

డేటా ఎంట్రీ వేగవంతం చేయాలి

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతం చేయాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీని పరిశీలించి ఆపరేటర్లతో మాట్లాడారు. డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సూపరింటెండెంట్ అల్తాఫ్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారుడి మృతి తీరని లోటు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు చల్లబొట్ల వెంకట్రాంరెడ్డి అకాల మృతి తీరని లోటని తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు జేఏసీ పిలుపు మేరకు ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేసేవాడని పేర్కొన్నారు. ఆయన అకాల మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

జర్నలిస్టు మృతికి సంతాపం

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు చల్లబొట్ల వెంకట్రాంరెడ్డి అకాల మృతి జర్నలిస్టులోకానికి తీరని లోటని మిర్యాలగూడ జర్నలిస్టులు అన్నారు. బుధవారం వెంకట్రాంరెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీనుద్దీన్, కలిమెల నాగయ్య, వెంకన్న, మహ్మద్ అస్లం, మాతంగి దాసు, వాడపల్లి రమేష్, రంగ శ్రీనివాస్, అయ్యూబ్, ఖాజానాజీముద్దీన్, లక్ష్మణ్ యాదవ్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, మంద సైదులు, బాలాజీరావు, రామకృష్ణ, ఆవుల రమేష్, అశోక్, మహేష్, సుమన్, రాచకొండ రమేష్, కాతోజు నాగాచారి, మట్టయ్య, కిశోర్ సంతాపం వ్యక్తం చేశారు.

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పరిశీలన



నిడమనూరులో డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండల కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ కేంద్రాల్లో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుంది. బుధవారం డేటా ఎంట్రీ ప్రక్రియను త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి, నిడమనూరు ఎంపీడీఓ వెంకటేశం, నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య డేటా ఎంట్రీ సెంటర్లను పరిశీలించారు. ఆన్‌లైన్ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30వ తేదీలోగా ప్రక్రియ పూర్తికావాలని తప్పులు లేకుండా సర్వే ఫారంలో ఉన్న వివరాల ప్రకారం పూర్తి చేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



మాటూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ విజయ కుమారి

త్రిపురారం : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి అన్నారు. బుధవారం మండలంలోని మాటూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. క్వింటాకి రూ.500 బోనస్ వస్తుందన్నారు. కేంద్రంలో రైతులు పోసిన ధాన్యాన్ని మ్యాచర్ పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పార్వతి చౌహాన్, ఏపీఎం అశోక్ కుమార్, ఏఈఓ నాగరాజు, సంఘబంధం అధ్యక్షురాలు శ్రీదేవి, బోజి, ధనావత్ వెంకట్రాం, పాండు, సుక్య పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

చిట్యాల: మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన పెరటి కోళ్ల పెంపకం యూనిట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన పలు రకాల యూనిట్‌లపై మహిళలు అవగాహన పెంచుకోవాలని, ఆయా యూనిట్‌లకు సంబంధించి నిపుణుల, అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మ, ఏపీఓ శ్రీలత, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు వేసే వారిపై చర్య తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ అర్బన్: చేపల చెరువులో చికెన్ వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ముడావత్ జగన్ నాయక్ బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మండలంలోని రుద్రారం గ్రామ చెరువులో చికెన్ వ్యర్థాలతో చేపలను పెంచుతున్నారని తెలిపారు. చేపల వ్యర్థాలు కలిపిన చెరువునీరు బోర్లలోకి చేరి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో సూర్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

పెద్దవూర : హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. పెద్దవూర మండలంలోని వివిధ గ్రామాల వారికి కూడా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్, పగడాల నాగరాజు యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోటి నాగిరెడ్డి, రంగారెడ్డి, శ్రీకాంత్ , వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు



నల్లగొండ మండలం కంచనపల్లి గురుకుల పాఠశాలలో కొవ్వొత్తులు వెలిగించిన విద్యార్థులు

నల్లగొండ రూరల్ : బాల్య వివాహాలతో అనారోగ్య, న్యాయపరమైన సమస్యలు వస్తాయని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి దీప్తి అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో బాల్య వివాహ విముక్తి భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య దశలో వివాహాలతో తల్లికి ఆరోగ్య సమస్యలు రావడం తోపాటు పుట్టే పిల్లల్లో ఎదుగుదల ఉండదన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహాలు లేని దేశంగా మార్పు చేసేందుకు కృషి చేస్తోందన్నారు. బాలికల ఎదుగుదల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ గణేశ్, అశ్రిత, పర్వతాలు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలని ర్యాలీ

కట్టంగూర్ : బాల్య వివాహాలను అరికట్టాలని కోరుతూ బుధవారం కట్టంగూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహ విముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నర్సింగు చంద్రకళ, మేకల భిక్షమమ్మ, చింతల శోభారాణి, కక్కిరేణి సైదమ్మ, యర్కల పద్మ, మౌనిక, రేణుక, చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్రంపోడులో బస్టాండ్ నిర్మాణం ఎప్పుడో?

- బస్‌షెల్టర్ లేక ఇష్టానుసారంగా బస్సుల నిలుపుదల
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- వృద్ధులు, చిన్నపిల్లల పరిస్థితి దయనీయం

గుర్రంపోడు : మండలకేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సులు నిలిపేందుకు నిర్దీత స్థలం లేక డ్రైవర్లు తమ ఇష్టం వచ్చిన చోట ఆపుతుండటంతో ప్రయాణికులు ఉరుకులు, పరుగులు పెట్టాల్సి వస్తోంది. కనీసం బస్‌షెల్టర్ కూడా లేక ప్రయాణికులు రోడ్డు పక్కనే నిలబడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, స్త్రీలు, చిన్న పిల్లలు బస్సు కోసం వేచి చూసే క్రమంలో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన దుకాణాల ముందు లగేజీతో నిలబడాల్సి రావడం, అడ్డుగా ఉన్నారంటూ వారు ఈసడించుకోవడం ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని మండల కేంద్రాల్లో బస్‌స్టేషన్ల నిర్మాణాలు జరిగాయి. ఇక్కడ స్థలం కొరత కారణంగా బస్‌స్టేషన్ నిర్మాణానికి నోచుకోలేదు. కొన్నేళ్ల క్రితం ఆర్టీసీ వారు వేసవిలో తాత్కాలికంగా తడకలతో బస్‌షెల్టర్ ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకునేవారు. ఆ తర్వాత ఆర్టీసీ వారు కూడా పట్టించుకోలేదు. బస్టాండ్ నిర్మాణం ఉంటే తాగునీరు, మరుగుదొడ్లు లాంటి సౌకర్యాలు ఉండేవి. మండంలోని పలు గ్రామాల నుంచి వచ్చి బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు మలమూత్ర విసర్జనకు ఎక్కడికి పోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.



మండలకేంద్రంలో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ట్రాఫిక్‌కు అంతరాయం- పొంచి ఉన్న ప్రమాదాలు

మండలకేంద్రం కూడలిలో నల్లగొండ- దేవరకొండ ప్రధాన రహదారిపై రోడ్డు పక్కనే ఆర్టీసీ బస్సులు ఆపుతుండటం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ప్రధాన రహదారిపై రద్దీకి తోడు బస్సులు నిలుస్తుండటం, వచ్చిపోయే ప్రయాణికులతో మరింత రద్దీతో ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి. గతంలో పోలీసు జీపు అదుపుతప్పడం, ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై దూసకెళ్లడంతో ప్రాణనష్టం జరిగింది.

ఆర్అండ్‌బీ బంగ్లా స్థలంలో..

మండలకేంద్రం సెంటర్‌లోని ఆర్అండ్‌బీ ఆవరణ స్థలం బస్టాండ్ నిర్మాణానికి అనువుగా ఉన్నందున బస్‌స్టాండ్ ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదించారు. ఆర్అండ్‌బీ లోపలి వైపుకు దుకాణాలను జరిపి వారి వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చూడాలని గతంలో ప్రజాప్రతినిధులు భావించారు. దుకాణదారులకు బస్టాండ్ ఆవలివైపున మరింత సౌకర్యవతంగా ఉండేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని భావించారు. అయినా, అది నేటికీ కార్యరూపం దాల్చడం లేదు.



గుర్రంపోడులో రోడ్డు మీదనే ఆగిన బస్సు

బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలి



మండలకేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ తోపాటు సులభ్‌కాంప్లెక్స్ నిర్మించాలి. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కూడా మండలకేంద్రం సమస్యలు తీర్చుతామని నేతలు హామీలు ఇస్తున్నా కార్యరూపంలో జాప్యం జరుగుతుంది.

– రేపాక లక్ష్మీపతి గుర్రంపోడు